పూర్తి చేయకుండానే బరాజ్ నిర్మాణం పూర్తయినట్లుగా నిర్మాణ సంస్థ సర్టిఫికెట్లు పొందిందని ప్రభుత్వం గుర్తించింది. అలా సర్టిఫికెట్లు పొందడం అక్రమమని గుర్తించి వాటిని రద్దు చేసింది. ఈ నేపథ్యంలో కాంట్రాక్ట్ ఒప్పందంలోని క్లాజు–8, 16, 30, 32.2, 323, 34, 35.1, 38 ప్రకారం నిర్మాణ సంస్థ నడుచుకోవాల్సిందేనని ప్రభుత్వం ఇప్పటికే తేల్చిచెప్పింది. ఇదే క్రమంలో నిర్మాణ సంస్థకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని భావిస్తోంది.

# దేశ నిర్మాణంలో ఎగ్జిబిషన్ సొసైటీ పాత్ర కీలకం

- మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి
- సరోజిని నాయుడు ఫార్మా కాలేజీలో విద్యార్థినులకు పట్టాలు ప్రదానం



**లాలాపేట(హైదరాబాద్):** ఆరు దశాబ్దాలుగా 20 విద్యా సంస్థల ద్వారా నాణ్యమైన విద్యను అందిస్తూ దేశ నిర్మాణంలో ఎగ్జిబిషన్ సొసైటీ కీలక పాత్ర పోషిస్తోందనీ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఎగ్జిబిషన్ సొసైటీ స్థాపించిన తార్నాకలోని సరోజిని నాయుడు వనితా ఫార్మసీ మహా విద్యాలయంలో శుక్రవారం నిర్వహించిన సిల్వర్ జూబ్లీ గ్రాడ్యుయేషన్ డే వేడుకలకు మంత్రి ఉత్తమ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, హైదరాబాద్ నేడు ప్రపంచంలోనే బల్క్ డ్రగ్స్ ఉత్పత్తికి ప్రధాన కేంద్రంగా ఎదిగిందని, ఫార్మసీ విద్యార్థులకు విస్తృత ఉద్యోగ అవకాశాలు అందుబాటులో ఉన్నాయని అన్నారు. హైదరాబాద్‌ను ప్రపంచ జీవశాస్త్రాల రాజధానిగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు. గ్రీన్ ఫార్మా సిటీతో పాటు వికారాబాద్, మెదక్, నల్లగొండ జిల్లాలో ప్రత్యేక ఫార్మా గ్రామాల ఏర్పాటు ద్వారా పరిశ్రమలను విస్తరిస్తున్నామని తెలిపారు. లైఫ్ సైన్సెస్ రోడ్ మ్యాప్– 2030 ద్వారా ప్రభుత్వం రూ. 1 లక్ష కోట్ల పెట్టుబడులు, 5 లక్షల ఉద్యోగాల లక్ష్యాన్ని నిర్దేశించిందన్నారు. ప్రత్యేక లైఫ్ సైన్సెస్ యూనివర్సిటీ ఏర్పాటుపై కూడా ప్రభుత్వం ఆలోచిస్తోందని తెలిపారు. కళాశాల చైర్మన్ డా. బి. ప్రభాశంకర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మంత్రి చేతుల మీదుగా బి.ఫార్మసీ, ఫార్మాడి, ఎం ఫార్మసీ పట్టభద్రులకు సర్టిఫికెట్లను ప్రదానం చేశారు.

# ఘనంగా సరోజిని వనితా ఫార్మసీ కాలేజీ గ్రాడ్యుయేషన్ డే వేడుకలు



తార్నాక, దక్షిణాది డిసెంబర్ 19: సరోజిని నాయుడు వనితా ఫార్మసీ మహా విద్యాలయం గ్రాడ్యుయేషన్ డే వేడుకలు శుక్రవారం తార్నాకలోని కాలేజీలో ఘనంగా జరిగాయి. ఎస్ఎన్ పిఎమ్.వి. చైర్మెన్ డా. బి. ప్రజాశంకర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి తెలంగాణ ప్రభుత్వ భారీ నీటిపారుదల శాఖా మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందరరేగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ పట్టభద్రులైన గ్రాడ్యుయేట్లందరిని ప్రత్యేకంగా అభినందించారు. ఆరోగ్య సంరక్షణ వ్యవస్థను బలోపేతం చేయడంలో ఫార్మసిస్టుల పాత్ర ఎంతో కీలకమన్నారు. జీవితాంతం నేర్చుకోవడం ఆవిష్కరణలు చేయడం, సమాజానికి అంకిత భావంతో సేవ చేయాలని సూచించారు. అనంతరం బి. పార్మసీ, ఫార్మా డి. ఎం, ఫార్మసీ, పట్టభద్రులకు డిగ్రీ సర్టిఫికేట్లను ప్రధానం చేశారు. పుల్లారెడ్డి స్మారక బంగారు పతకాన్ని అత్యధిక మార్కులు సాధించిన బి. ఫార్మసీ గ్రాడ్యుయేట్ కమిలా ఆఫ్రిస్కు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కాలేజీ డైరెక్టర్, ప్రిన్సిపల్, అధ్యాపకులు, విద్యార్థులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

INDIAN CHRONICLE
20 Dec 2025 - Page 3



# Sarojini Naidu Women's Pharmacy College Celebrates Graduation Day in Grand Manner

## Minister Uttam Kumar Reddy Attends as Chief Guest, Distributes Degree

""Indian Chronicle, Secunderabad, December 19:"The Graduation Day celebrations of Sarojini Naidu Women's Pharmacy College, Lalapet, were held in a grand manner on Friday at the college premises in Tarnaka."The programme was held under the chairmanship of Dr. B. Prajashankar, Chairman of SNPMV. Telangana Minister for Irrigation N. Uttam Kumar Reddy attended the event as the chief guest and distributed degree certificates to the graduating students."Addressing the graduates, Minister Uttam Kumar Reddy congratulated all the students and highlighted the crucial role of pharmacists in strengthening the healthcare system. He advised the students to adopt lifelong learning, innovation, and a spirit of service to society to excel in their professional careers."The Minister later presented degree certificates to students of B.Pharmacy and Pharm.D courses. The Pullareddy Me-



morial Gold Medal was awarded to B.Pharmacy topper Camila Afris for securing the highest marks."College Director, Principal, faculty members, students, and staff participated in the programme.

ఈనాడు
epaper.eenadu.net



# ఫార్మసిస్టుల పాత్ర కీలకం



పట్టభద్రులతో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

లాలాపేట: సమాజంలో ఫార్మసిస్టుల పాత్ర కీలకమని భారీ నీటి పారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. శుక్రవారం తార్నాక విజయపురి కాలనీలోని సరోజినీనాయుడు వనితా ఫార్మసీ మహావిద్యాలయ గ్రాడ్యుయేషన్ డే ఘనంగా నిర్వహించారు. ఎస్ఎన్‌వీపీఎంవీ ఛైర్మన్ డా. బి. ప్రభాశంకర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అంకిత భావంతో సేవలు చేయాలని ఫార్మసిస్టులకు సూచించారు. డి ఫార్మసీ, బి ఫార్మసీ పూర్తి చేసిన వారికి పట్టాలు అందజేశారు. అత్యధిక మార్కులతో పుల్లారెడ్డి స్మారక బంగారు పతకాన్ని సాధించిన బి ఫార్మసీ గ్రాడ్యుయేట్ కమిలాఅఫ్రిన్‌ను ఆయన అభినందించారు. అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

Date : 20/12/2025 EditionName : TELANGANA( HYDERABAD ) PageNo : 13

ABN
ఆంధ్రజ్యోతి



మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి జ్ఞాపికను అందజేస్తున్న పరోజినీ నాయుడు వనితా ఫార్మసీ మహా విద్యాలయం చైర్మన్ ప్రభా శంకర్ తదితరులు

# సమాజంలో ఫార్మసిస్టుల పాత్ర కీలకం : ఉత్తమ్

**తార్నాక, డిసెంబరు 19 (ఆంధ్రజ్యోతి):** ఆరోగ్య సంరక్షణ వ్యవస్థను బలోపేతం చేయడంలో ఫార్మసిస్టుల పాత్ర ఎంతో కీలకమైనదని నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. తార్నాకలోని సరోజినీ నాయుడు వనితా ఫార్మసీ మహా విద్యాలయం ప్రాంగణంలో చైర్మన్ బి. ప్రభా శంకర్ అధ్యక్షతన శుక్రవారం గ్రాడ్యుయేషన్ డే ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై బీఫార్మసీలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన కమిలా ఆఫ్రీన్‌కు జి.పుల్లారెడ్డి స్మారక బంగారు పతకాన్ని అందజేయడంతో పాటు, బీఫార్మసీ, ఫార్మ్‌డీ, ఎంఫార్మసీలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానం పొందిన విద్యార్థులను సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఫార్మసిస్టులు జీవితాంతం నేర్చుకోవడంతో పాటు, సమాజానికి అంకితభావంతో సేవ చేయడం ఎంతో అభినందనీయమన్నారు.

# ఘనంగా సరోజిని వనితా ఫార్మసీ కాలేజీ గ్రాడ్యుయేషన్ డే

## ముఖ్యఅతిథిగా హాజరై డిగ్రీ పట్టాలను అందజేసిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి




**ముషీరాబాద్, విశాలభారతి:** సరోజిని నాయుడు వనితా ఫార్మసీ మహా విద్యాలయం గ్రాడ్యుయేషన్ డే వేడుకలు శుక్రవారం తార్నాకలోని కాలేజీలో ఘనంగా జరిగాయి. ఎస్ఎన్ పిఎమ్.వి. చైర్మెన్ డా. బి. ప్రజాశంకర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి తెలంగాణ ప్రభుత్వ భారీ నీటిపారుదల శాఖా మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ పట్టభద్రులైన గ్రాడ్యుయేట్లందరిని ప్రత్యేకంగా అభినందించారు. ఆరోగ్య సంరక్షణ వ్యవస్థను బలోపేతం చేయడంలో ఫార్మసిస్టుల పాత్ర ఎంతో కీలకమన్నారు. జీవితాంతం నేర్చుకోవడం ఆవిష్కరణలు చేయడం, సమాజానికి అంకిత భావంతో సేవ చేయాలని సూచించారు. అనంతరం బి. పార్మసీ, ఫార్మా డి. ఎం, ఫార్మసీ, పట్టభద్రులకు డిగ్రీ సర్టిఫికేట్లను ప్రధానం చేశారు. పుల్లారెడ్డి స్మారక బంగారు పతకాన్ని అత్యధిక మార్కులు సాధించిన బి. ఫార్మసీ గ్రాడ్యుయేట్ కమిలా ఆఫ్రిస్కు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కాలేజీ డైరెక్టర్, ప్రిన్సిపల్, అధ్యాపకులు, విద్యార్థులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


For Advertisement Call +91 99121 62531

# ఘనంగా సరోజిని వనితా ఫార్మసీ కాలేజీ గ్రాడ్యేయేషన్ డే వేడుకలు

**- ముఖ్యఅతిథిగా హాజరై డిగ్రీ పట్టాలను అందజేసిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి..**



**అక్షర వేదం,హైదరాబాద్:** లాలాపేట లోని సరోజిని నాయుడు వనితా ఫార్మసీ మహా విద్యాలయం గ్రాడ్యుయేషన్ డే వేడుకలు శుక్రవారం తార్నాకలోని కాలేజీలో ఘనంగా జరిగాయి. ఎస్ఎన్ పిఎమ్.వి. చైర్మెన్ డా. బి. ప్రజాశంకర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి తెలంగాణ ప్రభుత్వ భారీ నీటిపారుదల శాఖా మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ పట్టభద్రులైన గ్రాడ్యుయేట్లందరిని ప్రత్యేకంగా అభినందించారు. ఆరోగ్య సంరక్షణ వ్యవస్థను బలోపేతం చేయడంలో ఫార్మసిస్టుల పాత్ర ఎంతో కీలకమన్నారు. జీవితాంతం నేర్చుకోవడం ఆవిష్కరణలు చేయడం, సమాజానికి అంకిత భావంతో సేవ చేయాలని సూచించారు. అనంతరం బి. పార్మసీ, ఫార్మా డి. ఎం, ఫార్మసీ, పట్టభద్రులకు డిగ్రీ సర్టిఫికేట్లను ప్రధానం చేశారు. పుల్లారెడ్డి స్మారక బంగారు పతకాన్ని అత్యధిక మార్కులు సాధించిన బి. ఫార్మసీ గ్రాడ్యుయేట్ కమిలా ఆఫ్రిన్కు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కాలేజీ డైరెక్టర్, ప్రిన్సిపల్, అధ్యాపకులు, విద్యార్థులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.